


షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక




సంపుటి : 2 సంచిక : 266 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 04 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 266 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 04 September 2025 PAGES : 8 PRICE : 3/-

## పెట్టుబడిదారులకు ప్రభుత్వం తరఫున సహకారం: మంత్రి గొట్టిపాటి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

యాక్సెస్ ఎనర్జీ, సుజలాన్ ప్రతినిధులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశం నిర్వహించారు.



కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చేసుకున్న ఎంవోయూల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఇరు కంపెనీల క్షేత్రస్థాయి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను సంస్థ ప్రతినిధులు వివరించారు. గత ప్రభుత్వ విధానాలతో ఐదేళ్లు భారీగా నష్టపోయామని తెలిపారు. కూటమి ప్రభుత్వ మద్దతుతో సోలార్, విండ్ -మిగతా 2లో

## పాక్, అఫ్గాన్ మైనార్టీలకు కేంద్రం ఊరట.. పౌరసత్వ నిబంధనలు సడలింపు

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 03)

పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు



కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం -మిగతా 2లో

## 'మధ్యాహ్న భోజనం' వాహనాలపై పసుపు రంగు తొలగించండి మంత్రి లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

విద్యారంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. నిన్న కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం సీకే దిన్నె హైస్కూల్‌లో అధునాతన అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్‌తో పాటు, సమీప పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తరలించే వాహనాలను మంత్రి ప్రారంభించారు. వాహనాలపై పసుపు రంగు ఉండటాన్ని గమనించిన లోకేశ్.. వెంటనే ఆ రంగు మార్చాలని కలెక్టర్‌కు సూచించారు. స్కూల్ ఎడ్యుకేషన్ కలర్ కోడ్ అయిన గ్రీన్, బ్రౌన్, రెడ్ కలర్స్ వాడాలని తెలిపారు.

# అనంతలో డిస్నీ వరల్డ్.. టెంపుల్ టౌన్స్‌లో హోమ్ స్టేలు...

## ఏపీ టూరిజంపై సీఎం చంద్రబాబు మెగా ప్లాన్

- పర్యాటకంలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలన్న సీఎం చంద్రబాబు
- పర్యాటక రంగంపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష
- అరకు కాఫీ, ఎర్రచందనం, చేనేత ఉత్పత్తులతో ఏపీ టూరిజానికి ప్రత్యేక బ్రాండింగ్
- రాజమండ్రిని ప్రత్యేక పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేలా ప్రాజెక్టుల రూపకల్పన
- విజయవాడలో మైసూరు తరహాలో అత్యంత వైభవంగా దసరా ఉత్సవాల నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి సరికొత్త రూపునిచ్చి, ప్రపంచ పటంలో రాష్ట్రానికి ప్రత్యేక స్థానం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భారీ ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా, అనంతపురంలో ప్రపంచ ప్రఖ్యాత 'డిస్నీ వరల్డ్ సిటీ' ఏర్పాటుకు ఉన్న -మిగతా 2లో

## ఉగ్రవాదంపై భారత్ పోరాటాన్ని జర్మనీ అర్థం చేసుకుంది: జైశంకర్

- ఉగ్రవాదంపై భారత్ పోరుకు జర్మనీ మద్దతు
- ఆత్మరక్షణ హక్కు భారత్‌కు ఉందని స్పష్టీకరణ
- ఢిల్లీలో జైశంకర్, జర్మనీ మంత్రి సమావేశం
- మరింత పెరగనున్న ఇరుదేశాల రక్షణ సహకారం
- 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేసిన జైశంకర్
- భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందంపై చర్చలు



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 03)

ఉగ్రవాద దాడుల నుంచి తమ ప్రజలను కాపాడుకునేందుకు భారత్‌కు పూర్తి ఆత్మరక్షణ హక్కు ఉందని జర్మనీ స్పష్టం చేసింది. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో ఉన్న న్యాయాన్ని తాము అర్థం చేసుకున్నామని తెలిపింది. భారత పర్యటనకు వచ్చిన జర్మనీ విదేశాంగ మంత్రి జోహాన్ వాడెపుల్‌తో -మిగతా 2లో

## పాక్ ప్రధాని నవ్వులపాలు.. పుతిన్ ఎదుట ఇయర్‌ఫోన్ సీన్ రిపీట్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 03)

సరిగ్గా మూడేళ్ల కిందట ఉజ్బెకిస్థాన్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. ఆ సందర్భంలో షరీఫ్ తన చెవిలో ఇయర్ ఫోన్ పెట్టుకోవడానికి నానా తంటాలు పడిన సీన్ వైరల్‌గా మారింది. తాజాగా చైనాలో నిర్వహించిన షాంఘై సహకార సదస్సు సందర్భంగా అదే సీన్ రిపీట్ అయ్యింది. పుతిన్ తన ఇయర్ ఫోన్ పెట్టుకొని భేటీకి సిద్ధం కాగా.. పాక్ ప్రధాని ఆపసోపాలు పడ్డారు. దీంతో పక్కనున్న అధికారులు ఆయనకు సాయం చేయాల్సి వచ్చింది. ఒక దశలో పుతిన్ తన చెవిలోని ఇయర్ ఫోన్ తీసి మరీ 'ఇదిగో ఇలా పెట్టుకోవాలి' అని నవ్వుతూ చూపించారు. అంతర్జాతీయ వేదికపై ఎదుటి నేత గౌరవాన్ని కాపాడే ప్రయత్నం చేశారు.

ఈ వీడియో నెట్టింట తెగ వైరల్‌గా మారింది. 'బీజింగ్‌లో షెహబాజ్ షరీఫ్ ఇయర్ ఫోన్ జారిపోయింది. పుతిన్‌కు ఆ విషయం నవ్వు తెప్పించింది' అంటూ ఓ యూజర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 2022లో ఉజ్బెకిస్థాన్ పర్యటన సందర్భంగా పుతిన్‌తో భేటీకి ముందు షరీఫ్‌కు ఇలాంటి అనుభవమే ఎదురైంది. ఇయర్‌ఫోన్ ధరిస్తుండగానే పడిపోతుంటే పక్కనున్న అధికారులు సాయం చేశారు. ఈ ఘటనపై పలువురు విదేశీ ప్రముఖులతోపాటు పాక్‌లోని ప్రతిపక్ష నేతలు సైతం ఎద్దేవా చేశారు. '22 కోట్ల మంది పాక్ ప్రజలకు -మిగతా 2లో

## శాంతి కావాలా.. యుద్ధమా

### జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 03)

అమెరికా సుంకాల బెదిరింపుల వేళ.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ముందు రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని అన్నారు. శాంతా-యుద్ధమా, చర్చలా-ఘర్షణా.. ఏం కావాలో తేల్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన ఏర్పాటుచేసింది. ఈక్రమంలో తొలిసారి అధునాతన యుద్ధ విమానాలు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ సామగ్రిని ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి 26 దేశాల నేతలు హాజరయ్యారు. ప్రతిష్ఠాత్మక తియానన్మేన్ -మిగతా 2లో

## ఆర్థిక సవాళ్లున్నా తగ్గేదేలే

- ఏప్రిల్-జూన్‌లో 7.8% వృద్ధి సాధించాం
- 10 సెమీకండక్టర్ ప్రాజెక్టుల్లోకి రూ.1.58 లక్షల కోట్లు
- సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోదీ
- తొలి దేశీయ తయారీ చిప్ ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 03)



మేకిన్ ఇండియా తొలి బిట్ చిప్‌ను ప్రధాని మోదీకి అందజేస్తున్న కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అందుకు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సాధించిన జీడీపీ వృద్ధి గణాంకాలే నిదర్శనంగా -మిగతా 2లో

## నూతన విద్యా విధానంతో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం: పీవీఎన్ మాధవ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 03)

ఏపీలో త్వరలో ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ అనుసంధానంతో వైద్య సేవలు అందించనున్నట్లు భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఏలూరులోని బిర్లా భవన్ హోటల్‌లో చాయ్ పే చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే జూట్ ఉత్పత్తులు ప్రమాదంలో ఉన్నాయన్నారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల వల్ల సంప్రదాయ జూట్ పరిశ్రమలకు నష్టాలు వచ్చాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు పెద్దపీట వేస్తోందని వివరించారు. పామాయిల్, కోకో, కొబ్బరి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఏలూరు నిమ్మ మార్కెట్‌కు ప్రాసెసింగ్ -మిగతా 2లో



షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com




## డెయిరీ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టాలి

### సిఎం చంద్రబాబునాయుడుకు విన్నవించిన ఎమ్మెల్యే దామచర్ల

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)**
ఒంగోలు డెయిరీ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అభ్యర్ధించారు. బుధవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# "స్త్రీ శక్తి" సూపర్ డూపర్ హిట్





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 3)**
మార్కాపురం పట్టణంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు మేరకు "స్రీ శక్తి" కార్యక్రమానికి వేలాదిగా మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొదటిగా దోర్నాల బస్టాండ్‌లోని అన్న స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు విగ్రహానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి నాయుడు బజార్, అమ్మవారి శాల, గడియార స్తంభం నుండి తిరిగి దోర్నాల బస్టాండ్ కు చేరుకొని అన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి నాయకులు మోసం గ్యారంటీ అంటూ ప్రజల దగ్గరికి వస్తున్నారని, మోసం చేసింది వైసిపి నాయకులా లేక మేమా అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రోడ్లు గుంతల మయంగా మారాయని, గత పాలకులు కనీసం ఒక్క తట్ట మట్టి అయినా రోడ్లకు పోసారా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశామన్న గత పాలకులు శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారన్నారు. కానీ ఇంకా రెండు సంవత్సరాలు నిరంతరాయంగా పనిచేస్తేనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అవుతుందని అన్నారు. మేమంతా మిత్రపక్షాలతో కలిసి మార్కాపురం ప్రత్యేక జిల్లా ఉద్యమం రెండు నెలల కాలం పాటు చేశామని, కానీ రోడ్డును పోతూ వైసిపి నాయకులు నవ్విపోయారని కనీసం వైసిపి నాయకులు మార్కాపురం జిల్లా ప్రస్తావన తేవడానికి భయపడిపోయారని అన్నారు. ప్రజలను పచ్చిగా దగా చేసింది గత వైసిపి పాలకులు కాదా అని ప్రశ్నించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు తమ మేధా సంపత్తితో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారన్నారు. ఇప్పటికే అన్నా క్యాంటీన్లను ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం నాణ్యంగా అందిస్తున్నామన్నారు. పెన్షన్లను ప్రతి నెల ఒకటో తేదీ ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తల్లికి వందనం పేరుతో ఒక ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి రూ.13 వేలు అకౌంట్‌లలో ఇప్పటికే జమ చేశామని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇప్పటికే అమలు చేశామన్నారు. మూడు విడతలుగా సంవత్సరానికి 20 వేల రూపాయలు ఇస్తున్నామని అన్నారు. స్త్రీలకు స్త్రీ శక్తి పథకం పేరుతో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని అన్నారు. రాష్ట్రంలో యువతకు తొమ్మిది లక్షల ఉద్యోగాలు కల్పన ధ్యేయంగా అనేక మల్టీ నేషనల్ కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వస్తున్నామని, తద్వారా లక్షల మందికి ఉపాధి చేకూరుతుందన్నారు. వైసిపి పార్టీ అంటేనే మోసపు పార్టీ అని, తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మాటమీద నిలబడి పనిచేసే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాలు, వార్డుల నుంచి మహిళలు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేశారు. (తరువాయి 4లో...)




## జిల్లాలో యూరియా కొరత లేదు

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)**
జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. రైతులను భయానికి గురి చేసేలా వ్యాపారులు ఎవరైనా ప్రవర్తించినా, అక్రమంగా యూరియాను నిల్వ చేసినా, పక్కదారి పట్టించినా పీ.డీ యాక్ట్ ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులను ఆమె ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయనిర్మల, ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో యూరియాకు కొరత లేదని, ప్రస్తుతం 70 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని, ఈ నెలాఖరుకు మరో 1,80,000 మెట్రిక్ టన్నులు అందుబాటులోకి వస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. యూరియాకు కొరత లేదని, వీటిని ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, ఆర్డీవోలు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబరు నెలకు 4273 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదించామని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 5155 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాకు సరఫరా చేసిందన్నారు. ఇందులో 70 శాతం మార్క్ఫెడ్ ద్వారా, 30 శాతం ప్రైవేట్ డీలర్స్ ద్వారా రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులకు ఈ విషయంపై స్పష్టమైన అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల (ఆర్.ఎస్.కే) వారీగా సాగైన విస్తీర్ణం, యూరియా అవసరం, ప్రస్తుత నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి తెలియజేయాలని ఆమె చెప్పారు. ఈ విషయంలో మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ - పంట, ల్యాండ్ రికార్డ్స్, రైతుల ఆధార్ కార్డు వివరాల ఆధారంగా యూరియాను పంపిణీ చేయాలని చెప్పారు. ఏదైనా ఆర్.ఎస్.కె.లో అవసరం కన్నా తక్కువ నిల్వలు ఉంటే సమీపంలోని ఆర్.ఎస్. కె. నుంచి తక్షణమే తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్.ఎస్.కే., ప్రైవేటు షాపుల వద్ద పంపిణీ చేసే సమయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలతో పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం పంపిణీ ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి,

## శివాలయం చైర్మన్‌గా ఒగ్గు వెంకటరామయ్య ప్రమాణ స్వీకారం

### ఆయనతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రమాణం

### ఎమ్మెల్యే కందుల దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన నూతన కమిటీ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 3)**
పొదిలి శ్రీ నిర్మా మహేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బుధవారం స్థానిక నిర్మామహేశ్వరస్వామి ఆలయంలో ఒగ్గు వెంకటరామయ్య ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత శ్రీ పార్వతి సమేత నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో నూతన పాలకమండలి సభ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవాదాయశాఖ ఈవో నర్రా నారాయణరెడ్డి శివాలయం చైర్మన్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పాలకమండలి సభ్యులు దుర్భాకుల లక్ష్మీనరసింహం, సానికొమ్ము హరనాథరెడ్డి, కుంచాల గీతాంజలి, వేల్పుల గీతాంజలి, దివ్వెల వెంకట నాగ పుష్ప, కేఎల్ నారాయణ, నెల్లపూడి హైమావతి, నూతక్కి పార్వతిలచే ప్రమాణ స్వీకారం చేయించారు. బాధ్యతలు చేపట్టిన చైర్మన్,





# రామాయణం మత గ్రంథం కాదు మానవతా గ్రంథం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

రామాయణం మతగ్రంథం కాదని మానవతా గ్రంథం అని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. సంతపేట రాఘవేంద్రస్వామి బృందావనంలో జరిగిన సభలో కవి బంతికట్ల నాగేశ్వరరెడ్డి రచించిన వినాయక సంకల్ప రామాయణం గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ రామనామం మోక్షదాయకమని సర్వపాపహరణం అని అన్నారు. తండ్రి కుమారులు, భార్య భర్త, అన్నదమ్ములు అనుబంధానికి ప్రతీక, కుటుంబ వ్యవస్థకు దర్పణం రామాయణం అన్నారు. వాల్మీకి అనంతరం ఎంతోమంది సుప్రసిద్ధమైన కవులు రామాయణాన్ని వారి అక్షరాలతో రచించటం నేటికీ జరుగుతుందని రాముడి మీద భక్తితో నాగేశ్వరరెడ్డి రామయణాన్ని రచించి తన జీవితాన్ని సార్ధకత చేసుకున్నారన్నారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న రాఘవేంద్రస్వామి మందిర వ్యవస్థాపకులు, కార్పొరేటర్ చింతపల్లి గోపి మాట్లాడుతూ పంచముఖ ఆంజనేయస్వామి ఉపాసకులైన గురు రాఘవేంద్రస్వామి మందిరంలో రామాయణ పుస్తకాన్ని ఆవిష్కరణ చేయటం సాక్షాత్తు రాఘవేంద్రుని అనుగ్రహమేనని అన్నారు. రచయిత బంతికట్ల నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ తాను అనేక కవితలు, కథలు, రచనలు చేసినప్పటికి సంతృప్తి చెందక రామాయణ గ్రంథాన్ని రచించటం జరిగిందని ఇది సాక్షాత్తు రాముడి ఆదేశంగా భావిస్తున్నానని అన్నారు. అందరికి సులభశైలిలో అర్థమయ్యే విధంగా రామాయణంలోని ముఖ్యఘట్టాలతో 200 పద్యాలతో రామాయణాన్ని రచించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో సాహితీ విమర్శకులు యు వి రత్నం, ఓరుగంటి ప్రసాద్, సినీ విశ్లేషకులు జానకిరామ్, పాటల రచయిత మధుర శ్రీ, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు మ్యూజియం శంకుస్థాపన కార్యక్రమంలో వక్కలగడ్డ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 3)

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, అమరజీవి పొట్టి శ్రీరాములు మ్యూజియం, విగ్రహావిష్కరణ బుధవారం అమరావతిలో ఏపి రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు, ఆర్యవైశ్య అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నుండి పెద్ద సంఖ్యలో పలు వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వక్కలగడ్డ మాట్లాడుతూ ఏపి రాష్ట్ర అవతరణ కోసం నాటి మద్రాసు నగరంలో 58 రోజుల పాటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆమరణ నిరాహార దీక్ష ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. అటువంటి మహనీయుని సేవలను మననం చేసుకునేందుకు, భావి తరాలకు ఆయన స్ఫూర్తిని అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అమరావతి లో 6.50 ఎకరాల స్థలంలో పొట్టి శ్రీరాములు మ్యూజియం, విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టడం హర్షణీయమని అన్నారు.

గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆర్యవైశ్యులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పొట్టి శ్రీరాములు మ్యూజియాన్ని ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆదరాభిమానాలను చూరగొననున్నదని అన్నారు. అమరావతిలో నిర్మించ బోయే ఈ మ్యూజియం దేశ చరిత్రలో చీరస్థాయిగా నిలచిపోనుందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ మొదట నుండి ఆర్యవైశ్యుల పక్షపాతిగా ఉందని టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు అన్నారు.

# "స్త్రీ శక్తి" సూపర్ డూపర్ హిట్







# శివాలయం చైర్మన్‌గా ఒగ్గు వెంకటరామయ్య ప్రమాణ స్వీకారం

పాలక మండలి సభ్యులచే ఈఓ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఒగ్గు వెంకటరామయ్య మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు ఈ పదవి అప్పగించారన్నారు. ఇక నుంచి తన జీవితం నిర్మ మహేశ్వర స్వామికి అంకితమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పాటికే తనను చైర్మన్ గా ప్రతిపాదించిన తర్వాత జరిగిన శివరాత్రి వేడుకల్లో కోనేటిని సిద్ధం చేసి తెప్పోత్సవం నిర్వహించానన్నారు. అలాగే రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధిని మరింత చేసేందుకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఆయన కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి సహకారంతో ముందుకు సాగుతానన్నారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



**ఎమ్మెల్యే కందుల దంపతులకు సత్కారం :** శివాలయం చైర్మన్‌గా బుధవారం ఉదయం అధికారికంగా ప్రమాణస్వీకారం చేసిన ఒగ్గు వెంకట్రామయ్య దంపతులు బుధవారం సాయంత్రం మార్కాపురంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వసంత లక్ష్మి దంపతులను వారి నివాసంలో నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులతో పాటు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి దంపతులను గజమాలతో సత్కరించి శాలువా కప్పి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ సూచనలతో ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరమూ సమిష్టిగా పని చేస్తామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి నూతన కమిటీ సభ్యులు తెలియజేశారు.



# జిల్లాలో యూరియా కొరత లేదు



తహసిల్దార్ ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యాత్మక పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉన్న ప్రాంతంలో పోలీసులను కూడా పెట్టాలని ఆమె చెప్పారు. ప్రైవేటు డీలర్లతో జిల్లాస్థాయిలో తాను కూడా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. యూరియా అందటంలో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకు వచ్చేలా కలెక్టర్ కార్యాలయంలో 83310 57078 నంబరుతో ప్రత్యేక కాల్ సెంటరును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# డెయిరీ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టాలి

ఆయన అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు ఎయిర్పోర్టుకు భూసేకరణ చేపట్టి త్వరగా నిధులు కేటాయించాలని సిఎం దృష్టికి తీసుకెళ్ళారు. అదే విధంగా నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా, నియోజకవర్గ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఎళ్ళప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.

# రైతుల పార్టీ కూటమి పార్టీ అని రుజువు చేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 3)

మండల పరిధిలోని పెద్ద పట్టపుపాలెం జమ్మ చెరువు, చాకిచెర్ల చెరువు ఆయకట్టు రైతులకు శాశ్వత పరిష్కారాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చూపించారు. పెద్ద పట్టపుపాలెం పంచాయతీ, చాకిచెర్ల పంచాయతీ పరిధిలో జమ్మలచెరువు, గోకుల చెరువు కింద రైతులు వరి పంట సాగు చేసుకున్నారు. గోకుల చెరువు కింద సుమారుగా 400 ఎకరాలు, జమ్మలచెరువు కింద సుమారు 700 ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. అయితే పై నుంచి వచ్చే వర్షపు నీరు గోకుల చెరువుకి మాత్రమే వెళుతుంది. గోకుల చెరువు నుండి జమ్మల చెరువుకు ఆ వర్షపు నీరు రావలసి ఉన్నందున ఈ విషయం కింద గోకుల చెరువు రైతులకు జమ్మలచెరువు రైతులకు ప్రతి సంవత్సరం, గొడవలు కొట్టుకోవటం ఆనవాయితీగా మారిపోయింది. ఈ విషయంపై జమ్మలచెరువు రైతులు ఎమ్మెల్యేకి తెలియజేయగా వెంటనే స్పందించి పై నుంచి వచ్చే వర్షపు నీళ్ళు వేరే కాలువ ద్వారా జమ్మల చెరువుకి కూడా వెళ్లాలని అధికారులకు సూచించడం జరిగింది. అధికారులు కూడా వెంటనే స్పందించి కాలువ మరమ్మత్తు పూడిక పనులు మొదలు పెట్టారు. సుమారు 40 సంవత్సరాల నుండి ఏ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని రైతులు వాపోయారు. రైతుల పట్ల ఆపద్బాంధవుడని, శాశ్వత పరిష్కారం అందించినందుకు జమ్మలచెరువు ఆయకట్టు రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఆవల వాసు, నీటిపారుదల సంఘం ఆవల శ్రీరాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు తూపిలి రమేష్, ఆవల రఘు, వాయల పోలయ్య, పి రామ్మూర్తి, ఏ సోమయ్య, జమ్మలచెరువు రైతులు, గ్రామ యువత లీడర్ రాంబాబు పాల్గొన్నారు.





# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టంబర్ 3)**

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించి ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం, డిఆర్డిఏ, వెలుగు వారు సమన్వయంతో ప్రతి మండల కేంద్రంలో, జిల్లా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ప్రారంభించాలని ఆయన అన్నారు. పురుగుమందు అవశేషాలు లేని ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కూరగాయలు, ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనెలు, మొదలగు గృహ వినియోగానికి అవసరమైన అన్ని ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల నుండి సేకరించి ఈ కేంద్రం లో విక్రయించాలని ఆయన తెలిపారు. విత్తనం విత్తిన నుండి పంట ఇంటికి వచ్చేవరకు ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలకు రైతు సాధికార సంస్థ ద్వారా ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ పొందిన వారి నుండి మాత్రమే ఈ ఉత్పత్తులను సేకరించాలని ఆయన తెలిపారు. ప్రజలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఉపయోగించుట ద్వారా క్యాన్సర్ మధుమేహం, రక్తహీనత మరియు సంతానలేమి వంటి అనేక అనారోగ్యాల నుండి రక్షణ పొందవచ్చునని ఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విభాగం ద్వారా అమలు చేయుచున్న కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సంబంధిత అధికారులను ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం వారు నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ క్రింద గుర్తించిన 170 క్లస్టర్లలో అమలు చేయబోవుచున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల విధివిధానాలపై జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా కలెక్టర్ కు తెలిపారు.గతంలో 174 గ్రామ పంచాయతీలలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని మరల కొత్తగా 273 గ్రామపంచాయతీలలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, ఈ కొత్త గ్రామపంచాయతీలలో పొదుపు సంఘాల ద్వారా గ్రామస్థులను కలసి ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమాల అమలుకు డి.ఆర్.డి.ఏ, వెలుగు, వ్యవసాయ, ఉద్యానవన మరియు పశుసంవర్ధక శాఖ అందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి ఫేక్ కలీం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్, ప్రకృతి వ్యవసాయ విభాగం అడిషనల్ డిపియం జె మోహన్, డిఆర్డిఏ డిపియం సరిత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# మెడికల్ కాలేజీలో 150 ఎంబిబిఎస్ సీట్లు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)**

ఒంగోలు మెడికల్ కాలేజీకి 30 ఎంబీబీఎస్ సీట్లు పెరిగినట్టు, దీంతో మొత్తం 150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని ఒంగోలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం 120 సీట్లు వుండగా అదనంగా మరో 50 ఇవ్వలని ఎన్ఎంసి కి ప్రతిపాదనలు పంపామని, పూర్తి స్థాయి పరిశీలన అనంతరం ఎన్ఎంసి 30 సీట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ పెంపు మన రాష్ట్ర విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇండియా కోటాలో 22 సీట్లు, స్టేట్ కోటలో 128 సీట్లు వుంటాయాన్నారు. సీట్లు పెంపు కోసం కృషి చేసిన సిబ్బంది, ప్రొఫెసర్లకు ప్రిన్సిపాల్ డా అశోక్ కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు అభినందనలు తెలిపారు.

# సూదనగుంట, తుమ్మగుంట గ్రామాలలో పొలం పిలుస్తుంది

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 3)**



ఖరీఫ్ 2025లో సాగు చేస్తున్న ప్రతి పంటను ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలి వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన ఈ పంట నమోదు తప్పనిసరి అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. కంది పంటలో కలుపు విషయంలో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఉద్యానశాఖలో 50 % సబ్సిడీలో పాక్హౌసెస్‌లు, పండ్ల తోటల్లో వచ్చిన కాయల్ని గ్రేడింగ్, సార్టింగ్, క్లీనింగ్ చేసి నిలవ చేసేందుకు ఈ ప్యాక్‌హౌస్ ఉపయోగపడుతుంది. 30–20 అడుగుల పొడవు వెడల్పుతో రేకు లేదా ఆస్బెస్టాస్ రూఫ్ వేసి రూమ్‌ను కట్టుకోవాలి. అలాగే 2000 లీటర్ల వాటర్ ట్యాంక్ పెట్టాలి. గ్రేడింగ్ టేబుల్, ప్లాస్టిక్ క్రేట్స్, వుడెన్ పాలెట్స్ లాంటి వస్తువులు పెట్టాలి. ఈ రూమ్ పూర్తి ఖర్చు రూ.4–5 లక్షలు వస్తుంది. రాయితీ 2 లక్షలు వస్తుంది. పూర్తి వివరాల కోసం రైతు సేవ కేంద్ర సిబ్బందిని లేదా ఉద్యాన శాఖ అధికారిని సంప్రదించగలరని తెలిపారు. కూరగాయలు సాగు చేస్తున్న రైతులు కి హెక్టారు కి రూ.24,000, పూల సాగుకి హెక్టారు కి రూ.20,000, అలాగే పండ్ల తోటలకు 40% రాయితీ లభిస్తుంని తెలియజేశారు. తైవాన్ స్ప్రేయర్స్ రూ.10,000 రాయితీ లభిస్తుంది. అలాగే డ్రిప్, స్ప్రింకలర్స్ కూడా రాయితీలో అందిస్తున్నారని ఉద్యానశాఖ అధికారిని (ఇంచార్జి) ధనలక్ష్మి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు శ్రీలేఖ, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.



# మ్యాజిక్ డ్రైన్స్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందుల

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 3)**

మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో మ్యాజిక్ డ్రైన్స్‌కు బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ మ్యాజిక్ డ్రైన్స్ వల్ల గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం తలెత్తదని నీళ్ల ఎప్పటికప్పుడు భూములో ఇంకిపోతాయని తద్వారా గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరిగి బోర్లు సైతం రీఛార్జ్ అవుతాయన్నారు. సాధారణంగా ఒక గ్రామానికి సైడ్ డ్రైన్స్ నిర్మాణానికి కోట్లాది రూపాయలు అవసరమని, కానీ ఈ మ్యాజిక్ డ్రైన్స్ అతి తక్కువ ఖర్చుతో నిర్మించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో డ్వామా సంచాలకులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలతో కలిసి స్టెప్స్ వేసిన ఎమ్మెల్యే కందుల...మహిళలతో కలిసి స్టెప్స్ వేసి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మహిళలను ఉత్సాహపరిచారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ మార్కాపురం పట్టణంలో మహిళామణుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు స్త్రీ శక్తి, తల్లికి వందనం, మహిళలకు ఉచిత గ్యాస్ వంటి పథకాలు ప్రవేశపెట్టి పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే కందుల అన్నారు. ఈ సందర్భంగా పాటలకు మహిళలు డాన్స్ వేయడంతో వారిని ఉత్సాహపరిచేందుకు ఎమ్మెల్యే కందుల సైతం డాన్స్ వేసి ఉత్సాహపరిచారు.







# వీరేపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జిల్లా వ్యవసాయ అధికారిణి సత్యవాణి





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 3)**

మండల పరిధిలోని వీరేపల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి సత్యవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎవో మాట్లాడుతూ రైతులు ప్రతి సంవత్సరం భూసార పరీక్షలు చేయించుకుని అందుకు అనుగుణంగా ఎరువులు వాడాలని తెలియజేశారు. భూమిలో కర్బన శాతం పెంచుకోవాలని, అందుకోసం పచ్చిరొట్ట ఎరువులు అయిన జనుము జీలుగ విత్తనాలు వేసి పూత దశలో కలియదున్నాలని, విత్తనాలు సబ్సిడీలో పొందవచ్చునని, రసాయన ఎరువులు పురుగుమందుల వినియోగం తగ్గించి సేంద్రీయ పద్దతులలో వ్యవసాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నర్సోజీ, కందుకూరు ఏడిఏ కెవి శేషారెడ్డి, ఉలవపాడు మండల వ్యవసాయాధికారి డి విజయకుమార్, విఏఏ, విహెచ్ఏలు శైలజ, వెంకట్రావు, షారుక్, గ్రామ రైతులు పాల్గొన్నారు

## సేవా రత్న అవార్డుకు ఎంపికైన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి షేక్ మహబూబ్ వలి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 3)**



ప్రభుత్వ రంగ వ్యవస్థలో గాని, ప్రైవేట్ రంగ వ్యవస్థ గాని రాజకీయ రంగవ్యవస్థలు గాని అంకిత భావంతో పని చేసిన ప్రతి ఒక్కరి పనితీరును అధిష్టానం గుర్తిస్తుంది. దీంతో ఎవరికైనా సంబంధిత వ్యవస్థలో సముచిత స్థానం లభిస్తుందని మండలంలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి షేక్ మహబూబ్ వలి పేర్కొన్నాడు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ వలి పాత్రికేయులతో మాట్లాడుతూ భారతదేశ సరిహద్దులలో దేశ ప్రజల రక్షణకోసం ప్రాణాలను సహితం లెక్కచేయకుండా సరిహద్దులలో అహర్నిశలు కృషి చేశానన్నారు. పదవీ విరమణ అయిన తర్వాత సేవా తత్పరత కలిగిన తనను రాజకీయ వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు దేశ ప్రజల అభివృద్ధి కొరకు వట వృక్షంలా దేశవ్యాప్తంగా జాతీయ పార్టీగా వెలుగొంది దేశ దశ, దిశలను రూపుదిద్దుకున్న కాంగ్రెస్ పార్టీకి జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. దీంతో తమవంతు శక్తి వంచన లేకుండా మండల, జిల్లా స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. తన యొక్క పనితీరును గమనించిన అధిష్టానం రాష్ట్ర స్థాయిలో సేవా రత్న అవార్డుకి ఎంపికచేసినట్లు ప్రజా సంకల్ప వేదిక జాతీయ కమిటీ ఆహ్వాన పత్రికను పంపినట్లు తెలిపారు. ఈ అవార్డును సెప్టెంబర్ 7వ తేదీన కడపలో నిర్వహించబోయే కార్యక్రమంలో అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. దీంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల స్థాయి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## మా భూములు ఇవ్వము... మా ఊరు ఖాళీ చెయ్యం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 3)**

కావలి భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ రైతులు ఫిర్యాదులపై అభ్యంతరాలు తెలపమని మూడు రోజుల క్రితం నోటీసులు పంపించారు. బుధవారం రైతులను సమాధానం చెప్పమని కోరారు. దీని పై కరేడు గ్రామ గిరిజన రైతులు, గ్రామ రైతులు కలసి ఎటువంటి పరిస్థితులలో మా భూములు ఇవ్వము. మా ఊరు ఖాళీ చేయము అని మరోసారి తెల్చి చెప్పారు. గ్రామ రైతులతో పాటు సిఐటియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్ అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు సి యస్ సాగర్ లు ఉన్నారు.

# కోడలిని చిత్ర హింసలు పెడుతున్న రేపల్లె బిబి జ్యూయలర్స్ యాజమాన్యం

**బాపట్లలో కేసు నమోదు**
**తన పిల్లలను తన వద్దకు పంపాలని కన్న తల్లి ఆవేదన**
**అనుమానంతో క్షుద్ర పూజలు**

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 3)**
కట్టుకున్న భర్త, అత్తా, మామ, ఆడ బిడ్డ కలసి వేధించి, గాయపరిచి చిత్ర హింసలకు గురి చేస్తూ చంపడానికి రావడంతో ప్రాణ భయంతో పారిపోయి వచ్చిన ఓ స్త్రీమూర్తి న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన సంఘటన చూసిన వారికి కన్నీరు తెప్పిస్తుంది. వివరాలలోకి వెళితే బాపట్ల పట్టణం శృంగారపురానికి చెందిన షేక్. శిరాజుద్దీన్ కుమార్తె షేక్ జీనత్ భాను ను
2016 వ సంవత్సరంలో పెద్దల సమక్షంలో రేపల్లె కు చెందిన బి బి జ్యూ యలర్స్ అహ్మద్ జానీ ఖాన్ కుమారుడు మగ్దూం ఖాన్ కు ఇచ్చి పెళ్లి చేశారు.వివాహ సమయంలో కట్నంగా 15 లక్షలు ,25 సవర్ల బంగారం ,గుంటూరు గోరంట్ల వద్ద 4 సెంట్లు స్థలం ఇచ్చారు.తరవాత కాలంలో జీనత్ భానుకు ముగ్గురు పిల్లలు కలిగారు.పిల్లలు పుట్టినప్పుడు చూడటానికి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులను ,సోదరుడిని ఇంట్లో కి రానిచ్చేవారు కాదు.వారితో గొడవ పెట్టుకొని అవమానించి పంపేవారు.అలా రెండు మూడు సార్లు జరిగింది.ఇక ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలి.గొడవలు ఎందుకు అని పుట్టింటి వారు రాకుండాపోయింది.కొంత కాలం తర్వాత నా భర్త అనుమానంతో ,కట్నం సరిపోదని అదనంగా డబ్బు తీసుకు రమ్మని భర్త మగ్దమాన్, మామ అహ్మద్ జానీ, అత్త షబ్నమ్, ఆడ బిడ్డ షేక్ అంజుమ్‌లు కలసి కొడుతూ, తిడుతూ హింసకు గురి చేస్తున్నారు. ఎంతగా చిత్ర హింసలు పెడుతున్నా తల్లిదండ్రులకు చెప్పకుండా భరిస్తూ వచ్చాను. అప్పుడప్పుడు నా



భర్త వేరే వ్యక్తులను మా ఇంటికి తీసుకు వచ్చి నా పై పసుపు, కుంకుమ చల్లించి క్షుద్ర పూజలు చేయిస్తూ భయ భ్రాంతులకు గురి చేసేవారు. గత నెల 30వ తేదీన నా తో గొడవ పెట్టుకొని అధిక కట్నం తెమ్మని చెప్పారు. లేకపోతే నా భర్తకు వేరే వివాహము చేస్తామని బెదిరించారు. ఇంట్లో కర్ర తీసుకొని నన్ను విచక్షణ రహితంగా కొట్టారు. బాధను తట్టుకోలేక గాయాలతో తప్పించుకునేందుకు ప్రయత్నించాను. నా భర్త ఆడపడుచు జుట్టు పట్టుకొని వెనక్కి లాగి, బయటకు వెళ్ళి ఎవరికైనా చెబితే పొడిచి చంపేస్తామని కత్తితో బెదిరించారు. నేను భయపడి ఇంట్లోనే ఉండిపోయాను. 31న ప్రాణ భయంతో రేపల్లె నుండి బాపట్ల తల్లిదండ్రుల వద్దకు పారిపోయి వచ్చాను. కుటుంబ సభ్యులతో కలసి పోలీసులకు ఫిర్యాదు చేశాను అని వివరించారు. దీని పై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన పిల్లలను తన వద్దకు చేర్చాలని అధికారులను ప్రాధేయపడ్డారు. తనను చిత్ర హింసలకు గురి చేసిన వారి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అర్థించారు.

## పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, సెప్టెంబర్ 3)**
జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కామేపల్లి పోలేరమ్మ అమ్మవారిని బుధవారం జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బందిని ఆకుపాటి వెంకటేష్, ఆయన మిత్ర బృందాన్ని ఘనంగా సత్కరించారు.

## డాక్టర్ డి.వి.ఆర్.ఎస్ సైనిక్ స్కూల్‌లో విగ్రహ ఆవిష్కరణ







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 3)**
ఇంకొల్లులోని డాక్టర్ డి.వి.ఆర్.ఎస్ సైనిక్ స్కూల్ ప్రాంగణంలో స్వర్గీయ ఘంటా రామకృష్ణయ్య విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరిని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, పొదిలి మైనార్టీ జిల్లా కో-కన్వీనర్ ఎస్‌డి ఖాదర్ బాషా, పొదిలి పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, బీజేపీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు గ్రామ సమస్యలు విన్నవించిన పిఎస్ఆర్





**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టంబర్ 3)**
మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి గ్రామనికి బుధవారం వచ్చిన సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ కు మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు గ్రామ సమస్యల పై విజ్ఞప్తి చేశారు. దొడ్డవరపాడు, కొష్టాలు వద్ద నుండి పెద్దకొత్తపల్లి గ్రామానికి రావాలంటే వాగులో ఉన్న రోడ్డు మీదగా రావాలి అని, అయితే ఆ వాగులో ఉన్న రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని, వెంటనే చొరవ తీసుకుని ఆ రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేకు పిఎస్ఆర్ విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# పేపర్ రీసైక్లింగ్ పై అవగాహన పేపర్ రీసైక్లింగ్ అంటే పర్యావరణ రక్షణ

**చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్**



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టంబర్ 3)**
స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఐటిసి సౌజన్యంతో సార్డ్స్ సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలోని పిఎం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాలవ విజయలక్ష్మి అధ్యక్షతన "వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పేపర్ రీసైక్లింగ్ అంటే పర్యావరణ రక్షణ అని ఈ అవగాహన ప్రతి ఒక్కరిలో కలగాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పేపర్ రీసైక్లింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారని అన్నారు. రోజువారీ జీవితంలో పేపర్ వినియోగం విస్తృతంగా ఉండటం వల్ల వాడిన పేపర్‌ను చెత్తలో పారేయకుండా రీసైక్లింగ్ చేయడం ద్వారా అడవులను కాపాడటమే కాకుండా, నీరు, విద్యుత్ వంటి విలువైన వనరులను కూడా ఆదా చేయవచ్చునని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒక టన్ను పేపర్ రీసైకిల్ చేయడం వలన సుమారు 17 పెద్ద చెట్లు, 7,000 గ్యాలన్ల నీరు, 4,000 యూనిట్ల విద్యుత్ ఆదా అవుతుందని అన్నారు. అలాగే పేపర్ చెత్తలో కలవకుండా రీసైక్లింగ్ చేయడం వలన మట్టి, గాలి, నీటి కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చునని తెలిపారు. ప్రతి ఇంట్లో వాడిన పేపర్‌ను వేరుగా సేకరించి రీసైక్లింగ్ యూనిట్స్‌కి ఇవ్వాలని అన్నారు. పేపర్ వృథా చేయకుండా జాగ్రత్తలు పాటించాలని రీసైకిల్ చేసిన పేపర్ ఉత్పత్తులను ప్రోత్సహించాలని అని సూచించారు.ఎం ఈ ఓ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పేపర్ రీసైకిలిగ్ పై అవగాహన కలిగించి వెస్ట్ పేపర్స్ ను సేకరించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలనికోరారు.ఈ కార్యక్రమంలో పనికిరాని పాత పుస్తకాలు, పేపర్స్ సేకరించి రీసైక్లింగ్ అందించిన విద్యార్థులకు రీసైక్లింగ్ ఛాంపియన్ గా ప్రథమ, ద్వితీయ, తృతీయ సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రదానం చేసినారు. కార్యక్రమంలో శానిటేరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, సార్డ్స్ సంస్థ ప్రతినిధులు ఎలీషా, పవన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ నాలం గోవిందమ్మ

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 3)**
మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బుధవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో పంచాయతీ ప్రెసిడెంట్ నాలం గోవిందమ్మ ఆధ్వర్యంలో ఆత్మకూరు గ్రామపంచాయతీనీ ఆధార్ నమోదు కేంద్రం ఎంపిక చేయడం జరిగింది. ఈ ఆధార్ నమోదు కేంద్రంను సర్పంచ్ నాలం గోవిందమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## పదోన్నతి పొందిన వైద్యులకు ఘన సన్మానం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టంబర్ 3)**
కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ హాస్పటల్లో వైద్య వృత్తి నిర్వహిస్తూ సివిల్ అసిస్టెంట్ సర్జన్ నుండి డిప్యూటీ సివిల్ సర్జన్ గా ప్రమోషన్ పొందిన డాక్టర్ ఆయేషా, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ నుండి డిప్యూటీ డెంటల్ సర్జన్ గా ప్రమోషన్ పొందిన డాక్టర్ కుసుమ లను బుధవారం కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూలమాల, శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వైద్యుల నిరంతర సేవలను, అంకితభావాన్ని గుర్తించి గౌరవించడం ఈ సన్మానం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. వైద్యులకు సన్మానాలు చేయడం అనేది ఒక గౌరవప్రదమైన కార్యక్రమమని ఇలాంటి కార్యక్రమాలు వారిని ప్రోత్సహించడమే కాకుండా, వారు చేసిన సేవలను గుర్తించడానికి, ప్రజల్లో వారిపై విశ్వాసాన్ని పెంచడానికి ఉపయోగపడతాయని అన్నారు.ఇది సమాజానికి వైద్యుల సేవలను చాటి చెప్పడానికి, ప్రజల్లో వారి పట్ల గౌరవాన్ని పెంపొందించడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రమోషన్ పొందిన వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య,హెడ్ నర్సు ఎం మునింద్రమ్మ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, మదర్ సేవా సమితి అధ్యక్షులు నాయబ్ రసూల్, పంచాయతీ సెక్రటరీ షరీఫ్, షేక్ సుమైల్, ఆర్ ఎం పి డాక్టర్లు ఖాజా హుస్సేన్,పచ్చవ వెంకట చంద్రశేఖర్, నాగురబీ, ఎల్ఐసి నారాయణ, నాదెళ్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన మండల కేంద్రమైన తర్లుపాడు లోని జిల్లా పరిషత్‌ఉన్నతపాఠశాల

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 3)**
ప్రధానోపాధ్యాయుడుగాపనిచేస్తున్నముతోజ్ సుధాకర్ రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయుడిగాఎంపికైనట్లుడైరెక్టర్‌ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అమరావతి నుండి వారికి ఉత్తర్వులు అందాయని అన్నారు. దీంతో ఈ నెల 5వ తేదీన విజయవాడలో జరగబోవు ఉపాధ్యాయ దినోత్స వం రోజున రాష్ట్రఉత్తమఉపాధ్యాయ, అవార్డును అందజే యనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, పాత్రికేయులకు తెలిపారు.



# భూసేకరణను వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టంబర్ 3)

కరేడు లో ఇండో సోల్ కంపెనీ కోసం రాష్ట్ర ప్రభుత్వం బలవంతపు భూసేకరణ వ్యతిరేకిస్తూ బుధవారం సిపిఐ ఆఫీసులో ఎస్ఏ గౌస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రైతుల నుండి వేల ఎకరాలు భూములు తీసుకొని అక్కడ ఎటువంటి కంపెనీలు నెలకొల్పకుండా భూ బ్యాంకులను ఏర్పాటు చేస్తూ రైతులను ఇబ్బందులు గురిచేస్తూ కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ ఎదురు తిరిగిన రైతు లను కేసులు పెడుతూ వారికి మనశాంతి లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చేటప్పుడు రైతుల శ్రేయస్సు కోరే ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తామని అధికారంలోకి వచ్చినాక రైతుల నుండి బలవంతపు భూసేకరణ చేస్తున్నారని ఇటువంటి ప్రభుత్వాలకు భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈరోజు కరెంటు గ్రామంలో విండో సోలార్ కంపెనీ పేరుతో వేల ఎకరాలు రైతుల నుండి బలవంతంగా సేకరిస్తున్నారని రైతులు ఒకపక్క మా భూములు ఇవ్వమని గ్రామ సభలో తీర్మానం చేసిన ఆ తీర్మానం పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదని ఆయన అన్నారు. అదేవిధంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా కరేడు రైతులు తమ భూములు ఇవ్వమని మాకు ఎటువంటి ఉద్యోగాలు అవసరం లేదని ప్రభుత్వానికి తెగేసి చెప్పిన ప్రభుత్వాలు పట్టీ పట్టనట్లు వాటి పని అవి చేసుకుంటూ పోతున్నాయని ఈరోజు అది కరేడు గ్రామంలో కనిపిస్తున్నాయని అన్నారు. కరేడు గ్రామాలలో కొన్ని గ్రామాలు భూమి ఇవ్వటానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నాయని స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని అన్నారు. ఈరోజు కరేడు గ్రామంలో 30 యాక్ట్ అమలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కటారి అజయ్ కుమార్ మాట్లాడుతూ కరేడు గ్రామంలోని ఎస్టి మహిళను భూములు ఇవ్వమని అన్నందుకు ముగ్గురు ఎస్టీ మహిళలపై నాన్ బైల్ బుల్ కేసులు పెట్టి వారిని జైలుకు పంపించిన ఈ ప్రభుత్వాలు నిర్బంధం విధిస్తూ కరేడు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం లలిత కుమారి, కరేడు భూ పోరాట నాయకులు మిరియం శ్రీనివాసులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సాగర్, సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ మోహన్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనపర్తి శివరాం, లాయర్ పోకూరి కోటయ్య పాల్గొని మాట్లాడుతూ కరేడు రైతుల పోరాటానికి మా మద్దతు ఉంటుందని ప్రభుత్వం బలవంతు సేకరణకు ఇచ్చిన జీవోలను వెనక తీసుకునేంతవరకు పోరాడుతామని వారు అన్నారు. ఈ సందర్భంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశం కొన్ని తీర్మానాలను ప్రవేశపెట్టింది. కరేడును బహిరంగ జైలుగా మార్చి 18 వేల ప్రజల స్వేచ్ఛను వాక్ స్వాతంత్రాన్ని హరిస్తున్న 30 ఆక్ట్ ను తక్షణమే ఎత్తివేయాలి. గత ఐదు నెలలుగా బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న కరేడు రైతు కూలీల పైన వారికి మద్దతుగా నిలిచిన ప్రజాసంఘాల నాయకులు పైన కార్యకర్తల పైన గిరిజన మహిళ పైన పెట్టిన అన్ని రకాల కేసులను రద్దు చేయాలి. జులై 4న కరేడు గ్రామ సభకు హాజరై నాలుగువేల మంది రైతు కూలీలు విండో సోలార్ కంపెనీకి పచ్చని పంట పొలాలు ఇవ్వం అంటూ సేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం గౌరవించి భూసేకరణ నోటిఫికేషన్ను వెనక్కి తీసుకోవాలి. నెల్లూరు జిల్లాలో అతిపెద్ద గ్రామపంచాయతీకి చెందిన 18 వేల గ్రామ ప్రజల అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బలవంతపు భూసేకరణను నిలిపివేయించడంలోనూ రైతులు పై ప్రజాసంఘాల నాయకులు పై గిరిజనులపై అక్రమ కేసులను పెడుతున్న కరేడు గ్రామ ప్రజల ప్రాథమిక హక్కులను కాలు రాస్తున్న ఒక ప్రజా ప్రతినిధిగా కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే తన బాధ్యతను నిర్వర్తించడంలో వైఫల్యం చెందాడని పైగా ఇండో సోలార్ కంపెనీకి ఏజెంట్గా వ్యవహరిస్తూ ప్రజలను మోసగించడాన్ని ప్రయత్నించడాన్ని రౌండ్ టేబుల్ సమావేశం తీవ్రంగా ఖండిస్తుంది. పై తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే నాంచార్లు, సిఐటియు నాయకులు జీవిబి కుమార్, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎల్ రాజశేఖర్, కరేడు గ్రామ రైతు గంజి ప్రసాద్, ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్కే మున్వర్ సుల్తానా, సిపిఐ నాయకులు ఎన్ రామారావు, కె మురళి, దాసరి వెంకటరావు, బి చంద్రమోహన్, కరేడు గ్రామస్తులు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులకు అవగాహన కల్పించిన ప్రకాశం జిల్లా పోలీసులు

## - సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండండి - మీ విలువైన ధనాన్ని కాపాడుకోండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)




ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఐటి కోర్ ఇన్స్పెక్టర్ వి సూర్యనారాయణ బుధవారం ఒంగోలు సమీపంలోని పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ మోసాల పై అవగాహన కల్పించారు. రోజు రోజుకూ సైబర్ నేరాలు అధికమఎ1

వుతున్నాయని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి, ఈ మోసాల వలలో బడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చదువుకున్నవారు, చదవని వారు ఇద్దరూ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుతున్నారని, అందుకే కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని వారందరికీ ఈ విషయం తెలియజేయాలని విద్యార్థులను కోరారు.

ప్రధానంగా గుర్తుంచుకోవలసిన మోసాలు : ఫేక్ ఎస్ఎంఎస్‌లు, ఓటిపి మోసాలు, బ్యాంక్, వాట్సప్ ఫేక్ కాల్స్, లింకులు, నకిలీ లోన్ యాప్‌లు, మీ కెవైసీ పెండింగ్ పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్ట్ (పోలీస్, సీబీఐ పేరుతో డబ్బులు వసూలు), కొరియర్ మోసాలు, హనీ ట్రాప్ 9 లాటరీ స్కామ్‌లు, డెబిట్, క్రెడిట్ కార్డు మోసాలు, తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం అని మోసపరచడం, వీడియో కాల్‌ల ద్వారా బ్లాక్‌మెయిలింగ్ మరియు తదితర సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొదటగా ఎవరు కూడా వారి డబ్బులను ఊరకనే ఇవ్వరనే విషయాన్ని గుర్తించాలని, అత్యాశలకు పోకూడదని, ప్రతి ఒక్క విద్యార్థి వారి వారి తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి తెలియజేసి వారికి అవగాహన కలిగించి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రతలు తీసుకోవాలని సి.ఐ సూర్యనారాయణ గారు సూచించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపడం ద్వారా కొంతమేర నష్టపోయిన డబ్బును తిరిగి పొందచ్చని తెలపడం జరిగింది.



# ఏడో రోజు పూజలందుకుంటున్న గణనాధుడు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)

రాంనగర్ 5వ లైన్లో గణేష్ ఉత్సవాల్లో భాగంగా వేంచేసి ఉన్న గణనాథుడు 7వ రోజు లక్ష్మీ పూజలో భాగంగా 50 రూపాయిలు, 10 రూపాయిల నోట్లతో సుమారు రూ.6,000ల నగదుతో వినాయకుని మెడలో దండ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, సీనియర్ నాయకులు గడ్డం పోతురాజు, మొలకలపల్లి నాగేశ్వరావు, షేక్ సిద్ధిక్, షేక్ ఫిరోజ్, దుర్గా సాయి, ఎస్ కె నాగవల్లి, బి శ్రీనివాస్, బి శ్రీనివాస్ నాయక్, గడ్డం నికిల్, వెంకట సాయి, నాని, పాలపర్తి లక్ష్మీనారాయణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు. వినాయకుడిని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# చికెన్ వ్యర్థాల రవాణాకు అడ్డుకట్ట వేయాలని జర్నలిస్టుల వినతి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టంబర్ 3)

చికెన్ దుకాణాలలోని వ్యర్థాలను రవాణ చెస్తున్న ముఠాను నివారించాలని యర్రగొండపాలెం నియోజక వర్గ ప్రెస్ క్లబ్ అసోషియెషన్ తరుపున తహాశీల్దారుకు వినతి పత్రాన్ని అందించి, మరో వినతి పత్రాన్ని పోలీసు స్టేషన్‌లో సిఐ సిహెచ్ ప్రభాకరరావుకు అందించారు. గుంటూరు జిల్లాకు చెందిన వారు ఇక్కడి చికెన్ దుకాణాలలోని వ్యర్ధాలను సేకరించి దాన్ని మర యంత్రాల ధ్వారా ధానాగా మార్చి చేపలకు ఆహారంగా ఈ వ్యర్ధాలను అందిస్తు, ప్రజల ప్రాణ లకు ముప్పును వాటిల్ల చెస్తున్నా ఈ చికెన్ వ్యర్దాల రవాణాను నిలుపుదల చెయాలని వినతి పత్రంలో పొందుపరిచారు. జర్నలిస్తులుగా ఎన్నో ఏళ్ళనుంచి వార్తలను రాసిన వారి మీద ఎలాంటి చర్యలు జరగడం లేదన్నారు. అందుకే సామాజిక భాధ్యత వహించి వార్తలకన్న ప్రత్యక్ష నిరసన ధ్వారా అయిన చికెన్ వ్యర్థాల స్మంగ్లింగ్ నిలుపుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్, షేక్ షరీఫ్, షేక్ రియాజ్, రమేశ్, లాలు, పొట్టి రవి, బొర్రరెడ్డి, తదితరులు ఉన్నారు.

# పలు డివిజన్‌ల వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)

ఒంగోలు నగరంలోని 27వ డివిజన్ సీతారామపురం నందు ఏర్పాటు చేసిన వినాయక మండపం నందు పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, 27 డివిజన్ అధ్యక్షులు పప్పు శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, తూము సుబ్బారావు, మంత్రి శ్రీనివాసరావు, తిప్పరపల్లి రవితేజ, బొడ్డపాటి వెంకట్, తదితర డివిజన్ నాయకులు, గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఒంగోలు నగరంలోని 26వ డివిజన్ కోర్ట్ సెంటర్ నందు కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ గణేష్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం నందు పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## చైన్ స్నాచర్ అరెస్టు రూ.20 లక్షల విలువైన బంగారపు వస్తువులు స్వాధీనం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)

మహిళల మెడలో బంగారు గొలుసులు దొంగిలించిన చైన్ స్నాచర్ ను ఒంగోలు సిసిఎస్, ఒంగోలు తాలూకా పోలీసులు చాకచక్యంగా పట్టుకుని వారి వద్ద నుంచి బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నరు. కేసు వివరాలను తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాలుకా సిఐ విజయకృష్ణన్ వివరాలు వెల్లడించారు. గుంటూరుకు చెందిన తాళ్ళూరి రాజ్ కుమార్ డెలివరీ బాయ్‌గా పని చేస్తూ సొంతగా బట్టల దుకాణం పెట్టుకోవాలని సోషల్ మీడియాలో దొంగలు చైన్ స్నాచింగ్ ఎలా చేస్తారో చూసి మొదటి సారి తెనాలిలో రెండు సార్లు ఛైన్ స్నాచింగ్‌కు ప్రయత్నించి విఫలమయ్యాడు. తర్వాత బాపట్లలో స్నాచింగ్ చేసి బంగారం దొంగిలించాడు. ఇక అక్కడ నుంచి పలు ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ లకు పాల్పడి ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడన్నారు. కేసులో ముద్దాయిని అరెస్టు చేయడంలో అత్యంత ప్రతిభ చూపి, చోరీ కాబడిన సొత్తును కూడా రికవరీ చేసిన సిసిఎస్ సిఐ జగదీష్, ఒంగోలు తాలుకా సిఐ విజయకృష్ణ, తాలుకా ఎస్ఐ ఫిరోజ్,ఒంగోలు సిసిఎస్ సిబ్బంది ఎస్ఐ వి వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ టి బాలాంజనేయులు, కానిస్టేబుళ్ళు కె రవి, సిహెచ్ అంజిబాబు, పి రఘులను జిల్లా ప్రత్యేకంగా అభినందించారు.

## కొండపి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ





(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టంబర్ 3)

కొండపి పోలీస్ స్టేషన్‌ని బుధవారం కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ వార్షిక తనిఖీల్లో భాగంగా విచ్చేశారు. కొండపి సర్కిల్ ఆఫీస్‌ను ఇన్స్పెక్షన్ చేసి రికార్డ్స్, కేసులను పరిశీలించి పెండింగ్ కేసులను త్వరతిగతిన పూర్తి చేయాలని కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్‌కి పలు సూచనలు చేసి రికార్డ్స్ పై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే కొండపి మండల మహిళా పోలీస్ లకి గ్రామంలో జరిగే అసాంఘిక కార్యక్రమాల పట్ల వెంటనే సమాచారం ఇవ్వాలని, అసాంఘిక కార్యక్రమాలు చేసేవారి పట్ల, శాంతి భద్రతలకి విఘాతం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేశారు. కొండపి పోలీస్ స్టేషన్ సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కొండపి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సోమశేఖర్, కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు అమ్ముతున్న దుకాణాలపై దాడులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో గల దక్షణము బజారు నందు బుధవారం ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు అమ్ముతున్న దుకాణాల పై ముమ్మరముగా దాడులు నిర్వహించి పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను పట్టుకున్నారు. షాపు యజమానుల నుండి రూ.9000ల అపరాద రుసుము విధించినట్లు కమిషనర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. పెద్ద మొత్తంలో పట్టుబడిన ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లును నిరుపయోగం చేయటము, రీసైక్లింగ్ కు పంపించారు. ఈ డ్రైవ్ నగరపాలక సంస్థ కమీషనర్ కె. వెంకటేశ్వరరావు, నగర మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, శానిటరి సూపర్ వైజర్, శానిటరి ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలో జరిగింది.

# పోతినేని బుచ్చయ్య చౌదరికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టంబర్ 3)

పోతినేని బుచ్చయ్య చౌదరికి సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ ఘనంగా నివాళులర్పించారు. బుధవారం మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పోతినేని బుచ్చయ్య చౌదరి సంస్మరణ సభ పెద్దకొత్తపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, డిఆర్‌ఓ ఓబులేష్, ప్రజానాట్య మండలి మాజీ అధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న), పాల్గొని నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ పోతినేని బుచ్చయ్య చౌదరి, ఉపాధ్యాయుడిగా, సర్పంచ్‌గా, ఉద్యోగిగా అనేక సేవలు చేశారని, పెద్దకొత్తపల్లి గవర్నమెంట్ స్కూల్‌కి సొంత డబ్బులతో అనేక వసతులు కల్పించారని కొనియాడారు. సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు ఉప్పుటూరి ప్రకాష్‌రావు, టిడిపి సీనియర్ నాయకులు అడక స్వాములు, గట్టినేని అయ్యన్న, జయంత్ బాబు, పెద్దకొత్తపల్లి సర్పంచ్ కాకి శైలజ, కుటుంబ సభ్యులు, మద్దిపాడు మండల నాయకులు, పలువురు పాల్గొని బుచ్చయ్య చౌదరి చిత్రపటానికి నివాళులర్పించారు.







## పరిశ్రమల క్లయిములకు రూ.3.25 కోట్ల రాయతీ విడుదల

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)

జిల్లాలోని వివిధ పరిశ్రమలకు చెందిన 149 క్లెయిములకుగాను రూ.3.25 కోట్ల రాయితీలను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మంజూరు చేశారు. బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. పరిశ్రమల ఏర్పాటుకు అనుమతుల కోసం సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను గడువు తేదీ వరకు వేచి ఉండకుండా త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. అదే విధంగా ఆర్ఏఎంపి పథకం గురించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా పరిశ్రమ కేంద్రం అధికారి శ్రీనివాసరావును కలెక్టర్ ఆదేశించారు. పిఎంఇజిపి పథకం ద్వారా పరిశ్రమలు నెలకొల్పడానికి వచ్చిన దరఖాస్తులను త్వరగా బ్యాంకులకు పంపించాలని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త" కార్యక్రమం ద్వారా పారిశ్రామికవేత్తలు ఎదిగేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ. వెంకటేశ్వర్లు, నాబార్డ్ డిడిఎం రవికుమార్, ఎల్ డి ఎం రమేష్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏ ఆర్ నూతన అదనపు ఎస్పీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 2)

జిల్లా ఏఆర్ విభాగం నూతన అదనపు ఎస్పీ కొల్లూరు శ్రీనివాసరావు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కొల్లూరు శ్రీనివాసరావు ముందుగా తన ఛాంబర్‌లో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీని కలిశారు. కడప జిల్లాలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన ఆయన, అడిషనల్ ఎస్పీగా ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. 1991 బ్యాచ్‌కు చెందిన శ్రీనివాసరావు గతంలో నెల్లూరు, విజయవాడ, హైదరాబాద్, వైజాగ్, తిరుపతి, ఒంగోలు పిటిసి, కర్నూలు, కడప లలో వివిధ హోదాల్లో పనిచేశారు.

## విద్యార్థుల ప్రతిభా వికాసానికి కళా ఉత్సవాలు దోహదం చేస్తాయి




### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

### విద్యార్థుల సాంప్రదాయ నృత్యాలు, ప్రదర్శనలతో ఆకట్టుకున్న కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 3)



పి.యం నవోదయ విద్యాలయం, ఒంగోలులో రీజినల్ స్థాయి కళా ఉత్సవ్ పోటీలు రెండు రోజుల నుండి అట్టహాసంగా రిమ్స్, ఒంగోలు ఆడిటోరియం వేదికగా జరిగాయి. ఈ పోటీలలో పాల్గొనేందుకు నవోదయ విద్యాలయ సమితి, హైదరాబాద్ రీజీయన్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ నికోబార్, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి 165 మంది విద్యార్థులు మరియు వారి అధ్యాపకులు తరలి వచ్చారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నవోదయ కళా ఉత్సవ్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ని భారతీయ సంప్రదాయ పద్ధతిలో నవోదయ విద్యార్థులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పేలా విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలను జిల్లా ఎస్పీ వీక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పలు రాష్ట్రాలకు చెందిన నవోదయ విద్యాలయాల విద్యార్థులు ఒంగోలులో జరిగిన కళా ఉత్సవ్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు కళా నైపుణ్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎస్పీ తెలిపారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దమని, పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. అలాగే కళా ఉత్సవ్ విజయవంతం చేసేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను జిల్లా ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, తాలూకా సీఐ విజయకృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.








On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com